
Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.162
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# ఆధునిక తెలుగు సాహిత్యంలో - అభ్యుదయ వాదం-విభిన్న ధోరణులు

తెలుగు సాహితీ జీవనం ఎన్నో దశలను దాటి వచ్చింది. ఈ సాహితీ జీవనం, జన జీవితంతో పెనవేసుకొనిపోయి వుంటుంది.ఈ జన జీవితం పునాదులు తెలుగు సమాజంలో వున్నాయి. సమాజాభివృద్ధికి అనుగుణంగా సాహిత్యం ఆయా మజిలీల్లో వికసించి, పుష్పించింది.

ఒక్కొక్క మజిలీ ఒక్కొక్క యుగం. ఆటవిక, అనాగరిక, నాగరిక దశల్లో మాతృస్వామ్య, బానిస, భూస్వామ్య, జనస్వామ్య, సామ్య వాద యుగాలు ఆవిర్భవించాయి. ఆటవిక, అనాగరిక దశలకన్నా నాగరిక దశలోనే అధిక సంఖ్యాక యుగాల ఆవిర్భావం, వికసనం జరిగింది. ఆయాయుగాల అవసరాల కోసం కొన్ని సామాజిక కట్టుబాట్లు ఏర్పాటు చేసుకున్నారు. వర్గ సమాజాలు వచ్చాక వాటికే ధర్మాలని పేరు పెట్టుకున్నారు. అవి అనుల్లంఘనీయాలనీ ఆ పరమాత్మ వద్దనుండి సరాసరి దిగుమతి అయ్యాయి. ఈ కట్టుదిట్టాలన్నీ ఆర్థిక వ్యవస్థ పునాదిగా, దాని ఉపరితలాలైన రాజకీయ సంబంధాలనూ, మతం, కళలు, తాత్విక, నైతికాలనూ స్పృశించేవే. ఈ సంబంధాలన్నీ ఆయా యుగాల సాహిత్యాల ద్వారా ప్రచారంలోకి వచ్చాయి. తెలుగు భాషా సాహిత్యాల చరిత్రకు సామాజిక చరిత్ర పునాది వంటిది. సామాజిక చరిత్ర యొక్క అంగాంగంగా సాహిత్య చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

తెలుగువాళ్ళు తెగలు  గా ఉన్నప్పటి సాహిత్యం మనకు లభించలేదు. ఆస్థానాలు, అగ్రహారాల సాహిత్యాలకి వ్యతిరేకంగా ప్రజానీకంలో ప్రచలితమై ఉన్న పదకవితలు కూడా మనకు దక్కలేదు.బ్రిటిషు వాళ్ళు తమ సామ్రాజ్యవాద ప్రయోజనాలకు అనుగుణంగా కొన్ని ఆర్థిక, రాజకీయ, సాంఘీక మార్పులు చేశారు. ఆనాటి కరడుగట్టిన భూస్వామ్య వ్యవస్థను కొన్ని పరిణామాలకు గురి చేశారు. ఆదాయం పెరగటానికి ఆనకట్టలు

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.162
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

కట్టారు. తమ పాలనా యంత్రాంగపు మరలుగా గుమాస్తాలను తయారుచేసే ఇంగ్లీషు విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. తద్వారా దేశంలో ఒక మధ్యతరగతి విద్యావంతుల సృష్టి జరిగింది. ఈ మధ్యతరగతి విద్యావంతులూ, మేధావుల నుండే ఆంధ్ర జాతీయ పునరుజ్జీవనోద్యమ నాయకత్వం ఆవిర్భవించింది.

కందుకూరి వీరేశలింగం పంతులు, రఘుపతి వేంకటరత్నం నాయుడు, గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు గారలు ఈ నాయకత్వాన్ని స్వీకరించారు. వీరి కార్యక్షేత్రం సాంఘిక సంస్కరణలకు, సాహిత్య ప్రక్రియలకు మాత్రమే పరిమితం. పారిశ్రామిక యుగ ధర్మమైన ప్రజాస్వామిక తిరుగుబాటును వీరు సంఘంలోనూ, సాహిత్యంలోనూ లేవదీశారు. దానికి పునాదులు వేసి, దారులు దిద్దారు. సాంఘిక సంస్కరణా క్షేతంలోనూ, సాహిత్య కేదారంలోనూ ఎన్నో విజయాలు సాధించారు. తెలుగు సాహిత్య ఉద్యానంలో కవిత్వంతో బాటుగా గద్యం, వ్యాసం, కథ, నాటిక, నాటకం ఇత్యాది ఎన్నో కొత్త అంట్లు తొక్కించారు.

వీరందరిలో గురజాడ అసమాన ప్రతిభాశాలి. తన కాలానికన్నా చాలా ముందున్నవాడు. గిడుగు వారి వ్యావహారిక భాషావాదాన్నీ, కందుకూరి, రఘుపతి గారల సంఘ సంస్కరణ దీక్షనూ జీర్ణించుకొని గేయం, కథానిక, నాటకం ఇత్యాది ఎన్నో సాహిత్య ప్రక్రియలను పండించాడు. . వాటిని కళాత్మకంగా అత్యుత్తమ స్థాయికి తీసుకుపోయాడు. ఆధునిక సాహిత్యానికి మార్గాలు దిద్ది యుగకర్త అయ్యాడు . ఈయనలో కాల్పనికత, వాస్తవికత రెండూ రెండు పాయలుగా సంగమించాయి. సమకాలీన సమాజాన్ని సవిమర్శకంగానూ, సృజనాత్మకంగానూ, కళాత్మకంగానూ వాస్తవికతను ఆధారం చేసుకొని సౌందర్య విలువలు కాపాడుకుంటూ సాహిత్య సృష్టి చేశాడు.

కాని ఆరోగ్య ప్రదమైన ఈ వారసత్వం పురోగమనం చెందలేదు. సజీవమైన వ్యావహారిక భాషకు వ్యతిరేకంగా గ్రాంధికాన్ని, వాస్తవికతకు బదులు కాల్పనికతనూ, గేయ సాహిత్యానికి వ్యతిరేకంగా ఛందోబద్ధ కవిత్వాన్నీ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.162
www.ijmer.in

ఆధారంగా చేసుకొని భావ కవితోద్యమం విజృంభించింది. (వ్యావహారిక భాషా ప్రచారానికి కూడా భావకవితోద్యమం చేసిన దోహదాన్ని మరువకూడదు.) అయితే ఆరోగ్యప్రదమైన గురజాడ వారసత్వాన్ని అభ్యుదయోద్యమం మాత్రమే ముందుకు తీసుకువెళ్ళింది.భావకవిత యొక్క కాల్పనిక సాహిత్యంపై ఒక విప్లవాత్మకమైన తిరుగుబాటుగా అభ్యుదయ సాహిత్య యుగం ఆవిర్భవించింది. ఇదేదో ఆకాశంనుంచి ఊడిపడిందేమి కాదు. కాల్పనిక కవితలోని దేశభక్తి విభాగం, మానవతావాదం యొక్క గుణాత్మక పరిణామమే అభ్యుదయ వాదం. మొదట కవితతో ప్రారంభమై తరువాత కథానిక, నవల, నాటకం, నాటిక, ఇత్యాది గద్య ప్రక్రియలకూ అభ్యుదయ వాదం విస్తరించింది.

<u>సాహిత్యంలో - అభ్యుదయ వాదం</u>

ఇదివరకు తెలుగు సాహిత్యంలో వచ్చిన పురాణ, ప్రబంధ, కాల్పనిక యుగపరిణామాలకన్నా అభ్యుదయవాదం విశిష్టమైనది; విప్లవాత్మకమైనది. ఇతివృత్తంలోనూ, భావనలోనూ, భాషలోనూ, ఛందస్సులోనూ, సంవిధాన శిల్పంలోనూ, తాత్వికతలోనూ పూర్తిగా కొత్తదారులు తొక్కింది. ఇంచుమించు 1930 నుంచి నేటివరకూ సుమారు అరశతాబ్దం.సాహిత్యక్షేత్రాన్ని ఆకట్టుకొని ఉంది అభ్యుదయ వాద ఆవిర్భావానికి కారణమైన ఆర్థిక, రాజకీయ, సాంఘిక కారణాలనూ, వాటి ప్రతిబింబంగా వచ్చిన సాహిత్య పరిణామాలనూ పరిశీలించే ముందు "'అభ్యుదయ' శబ్ద విచారం మంచిదను కుంటాను."అభ్యుదయ" అన్న శబ్దానికి నేడు ప్రగతి, పురోగమనం అనే అర్థాలు స్థిరపడిపోయాయి.

ఈ యుగంలో వచ్చిన కవితకు అభ్యుదయ కవిత్వం అన్న పేరు రాశిలో కొంత పెరిగిన తరువాత చాలా కాలానికి వచ్చింది. నిఘంటువుల్లో అభ్యుదయం అన్న పదానికి అర్థం- ఉదయించు. ప్రతి ప్రబంధంలోనూ, కావ్యంలోనూ,

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.162
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

"అభ్యుదయ పరం పరాభివృద్ధిగా" అన్న సమాసాన్ని తీసుకొని అభ్యుదయ సిద్ధాంతం ప్రబంధాల్లో లేదా అని శంకించే కుశంకలకు ఆస్కారంలేదు.

ఎందుకంటే-అభ్యుదయ సాహిత్యం ఒక ప్రత్యేకమైన చారిత్రక దశలో ఆవిర్భవించింది. అభ్యుదయ సాహిత్యం పుట్టుకతో రచనా సూత్రాలు మారిపోయాయి. పాత విలువల స్థానే కొత్త విలువలు వచ్చాయి. మాంధాతలనాటి పాత ఆలంకారిక సూత్రాల కొలబద్దలతో దీన్ని కొలవడానికి వీలులేకుండా పోయింది. అలాగే దీని దృక్పథం, నూతన రచనా సూత్రాలూ అభ్యుదయ సాహిత్యానికి ఆలంబనాలు. ఇవి సాహిత్యంలో ఒక విప్లవాన్ని తీసుకు వచ్చాయి. . భావకవిత్వంలో అనుభూతికి వున్న స్థానాన్ని దృక్పథం ఆక్రమించింది. అంటే ఆత్మానుభూతి నుండి భౌతిక వస్తువుకూ, దాని వాస్తవికతకూ ప్రాధాన్యం వచ్చింది. దీని తాత్విక దృష్టికూడాఇతఃపూర్వానికన్నా భిన్నమైనది. "మానవుడు ప్రకృతి సూత్రాలనూ, సమాజ సూత్రాలనూ తెలుసుకోవడమే కాదు. దానిని సామూహిక శక్తితో మార్చివేయగలడు. అసలు "ప్రజలే చరిత్ర నిర్మాతలు" అన్న సిద్ధాంతం దీనికి తాత్విక పునాది. అభ్యుదయ వాదానికి  ముందు ఉన్నదంతా ఆనంద సాహిత్యమైతే, అభ్యుదయ వాద సారస్వతం చైతన్యవంతమైనది. వాస్తవికత, సుందరత, తాత్వికతలు దీనికి పునాదులు. సౌందర్యం ఇరుసుగా వాస్తవికతా చిత్రణ జరుగుతుంది. తాత్వికత పూసల్లో దారంలాగా అంతర్నిహితమై ఉంటుంది. ఎందుకంటే-అభ్యుదయ సాహిత్యం ఒక ప్రత్యేకమైన చారిత్రక దశలో ఆవిర్భవించింది.

ప్రగతి, పురోగమనం అన్న అర్థం వచ్చేటట్టుగా అభ్యుదయ పదాన్ని ' మొట్టమొదట వాడినవాడు శ్రీశ్రీ. 1937 లో ఆయన రాసిన 'అభ్యుదయం' అన్న ఖండికలో ఈ పదం వాడాడు.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.162
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

''నేడే,ఈనాడే ఈనాడే జగమంతాబలివితర్ది నరజాతికి పరివర్తన నవజీవన శుభసమయం అభ్యుదయం

'ఇంచుమించుగా మొదటిసారి 'అభ్యుదయ' అన్న పదాన్ని సాంప్రదాయిక అర్థంతో కాక నూతన అర్థంలో, నేటి అర్థంలో ప్రయోగించాడు శ్రీశ్రీ.

అభ్యుదయం అన్న పదంలో ఇమడివున్న వర్తమాన అర్థాలూ, అంతరార్థాలూ. ఇదంతా ఈనాడు "అభ్యుదయ' పదంలో ఉన్న భావసముదాయ మన్నమాట. దీన్నే "అభ్యుదయ శబ్దం యొక్క నిర్వచనం అనుకోవచ్చు.

''ప్రస్తుతానికి వస్తున్న-వచ్చే సామాజిక పరిణామాలు అభ్యుదయవాదంలోని విలువల చేర్పులకూ, మార్పులకూ కారణం కావచ్చు''.

పురాణ కవులూ, ప్రబంధ కవులూ, భావ కవుల్లాగే అభ్యుదయ వాదులు కూడా తమ కవితా లక్షణాలను గూర్చిన వాదోపవాదాల్లోనూ, తర్జన భర్జనల్లోనూ పాల్గొన్నారు. కవిత్వం ఎలా ఉండాలో శ్రీశ్రీ ఇలా నిర్వచించారు:

కదిలేదీ, కదిలించేదీ

మారేదీ, మార్చించేదీ

పాడేదీ, పాడించేదీ

మునుముందుకు సాగించేదీ

పెను నిద్దుర వదిలించేదీ

పరిపూర్ణపు బ్రతుకిచ్చేదీ

కావాలోయ్ నవ కవనానికి"

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.162
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

అభ్యుదయ సాహిత్యోద్యమం దాని ఆవిర్భావం సాహితీ క్షేత్రంలో ఒక విప్లవాన్ని సాధించింది. ఈ విప్లవం నూతనమైనది. ఇంతకు పూర్వం వచ్చిన పురాణ, ప్రబంధ, భావ కవితా యుగాలకు పూర్తిగా భిన్నమైంది. దీని స్వరూప స్వభావాలూ, తాత్విక పునాదులూ సరికొత్తవి. సాహిత్యాన్నీ, వివిధ రూపాలనూ ప్రజానీకం అందరికీ అందుబాటులోకి తేవడం దీని లక్ష్యం. . భావ కవిత్వాన్ని ఆనంద కవిత్వంగానూ, అభ్యుదయ కవిత్వాన్ని చైతన్య కవిత్వంగానూ విశ్లేషించిన వెల్చేరు నారాయణరావుగారు ఆనంద ' కవిత్వం, చైతన్య కవిత్వం యొక్క తేడాలను విశ్లేషణ చేస్తూ ఈ క్రింది అభిప్రాయానికి వచ్చారు. “ఇంత ప్రాథమికమైన తేడా వల్ల అభ్యుదయ కవిత్వం అంతవరకూ ఉన్న సర్వ కవితా ప్రాతిపదికల్ని తిరస్కరించిన విప్లవాత్మ క కవిత్వమైంది. ఆ తర్వాత వచ్చిన విప్లవకర కవిత్వానికి అంతటికి వర్తించే ప్రాతిపదికలు అభ్యుదయ కవిత్వమే సమకూర్చింది” (తెలుగులో కవితా విప్లవాల స్వరూపం - పేజి : 78). - అభ్యుదయ వాద సాహిత్యం ఆ తర్వాత వచ్చిన సాహిత్యోద్యమాలన్నింటికీ పనికివచ్చే ఆచరణాత్మకమైనవీ, సిద్ధాంత పరమైనవీ అయిన పునాదులను వేసిందన్న మాట.

అభ్యుదయ ఉద్యమం స్వాతంత్ర్యోద్యమంలో ఒక భాగంగా ఆరంభమైంది. ఇది ఒక చారిత్రక సత్యం. సాహిత్యంలో సామ్యవాద వాస్తవికత (సోషలిస్టు రియలిజం) సాధించడం దాని అంతిమ ఆశయం కానీ, తక్షణ ఆశయం మాత్రం ఆనాటికి జాతీయ స్వాతంత్ర్యాన్ని సాధించడం. అభ్యుదయోద్యమానికి సామ్యవాద వాస్తవికత అంతిమ లక్ష్యమైనా దాని కార్యక్రమం మాత్రం స్వాతంత్ర్య సాధనకు రచయితలందరి యొక్క ఐక్య సంఘటనను సాధించి, విజయాన్ని సాధించడం వరకూ మాత్రమే పరిమితమైంది.

తద్వారా అభ్యుదయోద్యమం భాషలోనూ, భావంలోనూ విప్లవాత్మ క విజయాన్ని సాధించింది - ఆ విజయాలన్నింటినీ సంఘటితం చేసుకోగలిగింది. తద్వారా సాహిత్య చరిత్రను నిర్మించడంతోపాటు సాహిత్యంలోనే ఒక ప్రత్యేకమైన, నిర్దిష్టమైన స్థానాన్ని ఆక్రమించింది.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.162
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Dr.R.Aruna Devi

Sanskrit Guest faculty.

ASD GDC women's Degree college

kakinada

<u>ఆధార గ్రంథాలు:</u>

ఆధునిక తెలుగు సాహిత్యం

.అభ్యుదయ సాహిత్యం .